## 53వ అధ్యాయం

# ٥٣ - بَابُ الْجَمْعِ بَيْنَ الْخَوْفِ وَالرَّجَاءِ

# దైవంపట్ల భీతి, ఆశ రెండూ ఉండాలి

اعْلَمْ أَنَّ الْمُخْتَارَ لِلعَبْدِ فِي حَالِ صِحَّتِهِ أَن يَكُونَ خائفاً راجياً، ويَكونَ خَوْفُهُ ورجاؤُه سواءً، وفي حالِ المَرَضِ يُمَحِّضُ الرَّجَاءَ. وقواعِدُ الشَّرْعِ مِن نُصُوصِ الكِتَابِ وَالسُّنَّةِ وَغَيْرِ ذَلِكَ مُتظاهِرَةٌ على ذلك.

قال الله تعالى: ﴿فَلَا يَأْمَنُ مَكْرَ اللَّهِ إِلَّا الْقَوْمُ الْخَسِرُونَ﴾ [الأعراف: ٩٩]

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు:

తెలుసుకోండి; ఆరోగ్యంగా ఉన్నప్పుడు మనిషి దైవశిక్ష పట్ల భీతిభావంతో పాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావాన్ని కూడా కలిగి ఉండటం ఉత్తమం. ఈ రెండు భావాలూ అతనిలో సమపాళ్ళలో ఉండాలి. అయితే అనారోగ్య స్థితిలో మాత్రం ఆశాభావమే ఎక్కువగా ఉండాలి (ఈ స్థితిలో మరీ అంత ఎక్కువగా దైవశిక్షకు భయపడాల్సిన అవసరం లేదు). షరీఅత్ సూత్రాలు, అంటే దైవగ్రంథం, దైవ ప్రవక్త విధానం ఇతర ఆధారాలు ఈ విషయాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"వాస్తవానికి వినాశాన్ని కోరుకుంటున్న జాతి మాత్రమే అల్లాహ్ ఎత్తుగడ పట్ల నిర్భయంగా ఉండగలదు." *(అల్ ఆరాఫ్ : 99)*

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు:

"దేవుని కారుణ్యంపట్ల నిరాశచెందేది అవిశ్వాసులే." *(యూసుఫ్ : 87)*

మరొకచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు:

"ఆ రోజున కొందరి ముఖాలు (సంతోషంతో) ప్రకాశిస్తూ ఉంటాయి. మరికొందరి ముఖాలు నల్లబడిపోయి ఉంటాయి." *(ఆలి ఇమ్రాన్ : 106)*

وقال تعالى: ﴿ إِنَّهُۥ لَا يَاْيْـَٔسُ مِن رَّوْحِ ٱللَّهِ إِلَّا ٱلْقَوْمُ ٱلْكَٰفِرُونَ ﴾ [يوسف: ٨٧] وقال تعالى: ﴿ يَوْمَ تَبْيَضُّ وُجُوهٌ وَتَسْوَدُّ وُجُوهٌ ﴾ [آل عمران: ١٠٦] وقال تعالى: ﴿ إِنَّ رَبَّكَ لَسَرِيعُ ٱلْعِقَابِ وَإِنَّهُۥ لَغَفُورٌ رَّحِيمٌ ﴾ [الأعراف: ١٦٧] وقال تعالى: ﴿ إِنَّ ٱلْأَبْرَارَ لَفِى نَعِيمٍ ۝ وَإِنَّ ٱلْفُجَّارَ لَفِى جَحِيمٍ ﴾ [الانفطار: ١٣، ١٤] وقال تعالى: ﴿ فَأَمَّا مَن ثَقُلَتْ مَوَٰزِينُهُۥ ۝ فَهُوَ فِى عِيشَةٍ رَّاضِيَةٍ ۝ وَأَمَّا مَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ ۝ فَأُمُّهُۥ هَاوِيَةٌ ﴾ [القارعة: ٦ ـ ٩] والآيات في هذا المعنى كثيرة. فَيجْتَمِعُ الخوفُ والرجاءُ في آيتَيْنِ مُقْتَرِنَتَيْنِ أو آياتٍ أو آية.

వేరొకచోట ఆయన ఇలా అంటున్నాడు:

నిశ్చయంగా నీ ప్రభువు వడిగా (త్వరగా) శిక్షించే వాడు. ఇంకా ఆయన మన్నింపుతో, కరుణతో వ్యవహరించేవాడు కూడాను."

(అల్ ఆరాఫ్ : 167)

ఆయన ఇంకా ఇలా అన్నాడు :

"నిస్సందేహంగా సజ్జనులు సుఖసంతోషాలలో తేలియాడుతూ ఉంటారు. దుర్జనులు నరకానికి పోతారు." (అల్ ఇన్ఫితార్ : 13, 14)

ఆయన ఇంకా ఇలా కూడా సెలవిచ్చాడు :

"ఆ తరువాత త్రాసు పళ్ళాలు బరువుగా ఉన్న వారు తమకు ఇష్టమైన భోగభాగ్యాల్లో ఓలలాడు తారు. (దీనికి భిన్నంగా) త్రాసు పళ్ళాలు తేలికగా ఉండేవారి నివాస స్థలం లోతైన గొయ్యి అవుతుంది." (అల్ ఖారిఅహ్ : 6 - 9)

ఈ అర్థాన్నిచ్చే వాక్యాలు ఇంకా చాలా ఉన్నాయి. దివ్య ఖుర్ఆన్‌లో పలుచోట్ల రెండు లేక అంతకంటే ఎక్కువ వరుస వాక్యాల్లోగాని లేదా ఒకే వాక్యంలోగాని ఈ రెండు భావాలను కలిపి వివరించటం జరిగింది.

## వివరణ:

దైవభీతి, ఆశాభావం - ఈ రెండింటినీ దివ్య ఖుర్ఆన్ పలు సందర్భాల్లో ఒకేచోట ప్రస్తావించి వివరించింది. సంపూర్ణ విశ్వాసంలో ఈ రెండూ ప్రధాన పాత్ర వహిస్తాయి. దైవశిక్ష పట్ల భయం లేకపోతే మనిషి సునాయాసంగా దైవ అవిధేయతకు పాల్పడగలడు. అదేవిధంగా దైవకారుణ్యం పట్ల నిరాశానిస్పృహలకు లోనయితే అసలు సదాచరణ చేయటమే మాను కుంటాడు. కనుక మనిషికి దైవశిక్ష పట్ల భీతిభావంతోపాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావం కూడా ఉండాలి. దివ్య ఖుర్ఆన్‌లో ఒకచోట విశ్వాసుల లక్షణాల గురించి వివరిస్తూ, వారు తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ వేడుకుంటారని చెప్పబడింది. అందుకే 'విశ్వాసం అనేది భయానికి, ఆశకు మధ్య ఉండే స్థితి' అని అంటారు.

٤٤٤ ـ وعن أبي هريرة، رضي الله عنه، أنَّ رسُولَ اللهِ ﷺ، قال: «لَوْ يَعْلَمُ المُؤْمِنُ ما عِنْدَ اللهِ مِنَ العُقُوبَةِ، ما طَمِعَ بجَنَّتِهِ أَحَدٌ، وَلَوْ يَعْلَمُ الكافِرُ مَا عِنْدَ اللهِ مِنَ الرَّحْمَةِ، مَا قَنِطَ مِنْ جَنَّتِهِ أَحَدٌ» رواهُ مسلم.

444. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుని వద్ద ఎలాంటి శిక్ష వుందో విశ్వాసికి తెలిసిపోతే అతను తనకు స్వర్గం లభిస్తుందని ఎన్నటికీ అనుకోడు. అవిశ్వాసి గనక దేవుని వద్ద ఉన్న కారుణ్యం గురించి తెలుసుకుంటే అతను ఎన్నటికీ స్వర్గం పట్ల నిరాశ చెందడు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసు, మనిషిని దైవశిక్ష గురించి హెచ్చరించటంతోపాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావాన్ని కల్గివుండాలని కూడా ప్రబోధిస్తోంది. కనుక మనిషి దైవశిక్ష నుండి తన్ను తాను కాపాడుకుంటూ మరోవైపు దేవుని మన్నింపును, ఆయన ప్రసన్నతను ఆశిస్తూ జీవితం గడపాలి. దైవానికి విధేయత చూపిన వారిపై దైవకారుణ్యం తప్పక అవతరిస్తుంది. అలాగే దైవ అవిధేయతకు పాల్పడిన వారిపై ఆయన శిక్ష కూడా తప్పక విరుచుకుపడుతుంది.

٤٤٥ ـ وعن أبي سَعِيدٍ الخدرِيِّ، رضِيَ اللهُ عنه، أنَّ رسُولَ الله ﷺ، قال: «إذا وُضِعَتِ الجَنَازَةُ واحْتَمَلَهَا النَّاسُ أَوِ الرجالُ عَلى أَعْنَاقِهِمْ، فَإنْ كَانَتْ صالِحَةً قالَتْ: قَدِّمُوني قَدِّمُوني، وَإنْ كانَتْ غيرَ صَالِحَةٍ، قالَتْ: يا وَيْلَها! أَيْنَ تَذْهَبُونَ بها؟ يَسْمَعُ صَوْتَها كُلُّ شَيْءٍ إلَّا الإِنسانَ، وَلَوْ سَمِعَهُ صَعِقَ» رواهُ البخاري.

445. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : జనాజాను సిద్ధం చేసి ఉంచిన తరువాత ప్రజలు లేదా పురుషులు దాన్ని తమ భుజాలపై మోసుకెళుతున్నప్పుడు అది మంచి మనిషి శవమైతే "నన్ను త్వరగా తీసు కెళ్ళండి, నన్ను త్వరగా తీసుకెళ్ళండి" అని అంటుంది. అదే చెడ్డవాని శవమైతే "అయ్యో నా పాడుగాను! నన్ను ఎక్కడికి తీసుకెళుతున్నారు?" అని అంటుంది. ఆ మాటల శబ్దాన్ని ఒక్క మానవుడు తప్ప ప్రతి వస్తువూ వింటుంది. మాన

వుడు గనక ఆ స్వరం వింటే సొమ్మసిల్లిపోతాడు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)*

٤٤٦ - وعن ابنِ مسعودٍ، رضيَ اللهُ عنه قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «الجَنَّةُ أَقْرَبُ إلى أَحَدِكُمْ مِنْ شِرَاكِ نَعْلِهِ وَالنَّارُ مِثْلُ ذلك» رواه البخاري.

446. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : స్వర్గం మీ పాదుక పిరికన్నా సమీపంలో ఉంది. నరకం కూడా అదేవిధంగా (దగ్గర్లో) ఉంది. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సన్మార్గంపై నడిచేవాడు చాలా సులువుగా స్వర్గాన్ని పొందగలడు. అలాగే దుర్మార్గాన్ని ఎంచుకున్నవాడు అతి తేలికగా నరకంలో పడిపోతాడు. స్వర్గనరకాలు మనిషికి అత్యంత సమీపంలో ఉంటాయంటే దాని భావం ఇదే! ఈ హదీసు సత్కార్యాలు చేయమని పురికొల్పటంతో పాటు దుష్కార్యాలు చేయవద్దని కూడా హెచ్చరిస్తోంది.